RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 276 | పబ్లిషర్ : కొక్కు రవికుమార్ | శనివారం 22 - 8 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

## ఎల్‌నినోపై ప్రభుత్వం మరింత అలర్ట్..

**హైదరాబాద్,ఆగస్టు 21:**1951 నుంచి నేటి వరకు 12సార్లు ఎల్‌నినోను భారతదేశం ఎదుర్కొందని మంత్రి వాకిటి శ్రీహరి గుర్తు చేశారు. కరువును ఎలా ఎదుర్కో వాలనే అవగాహన రైతులకు ఉంటుందని, కానీ ఆ అవగాహనను ఆచరించేలా చేసే బాధ్యత ప్రభుత్వాలదని ఆయన సూచించారు. ఎల్‌నినో ప్రభావం- వివిధ ప్రభుత్వ రంగాల్లో చేపట్టాల్సిన ముందస్తు కార్యాచరణపై రాజేంద్ర నగర్‌లో నిర్వహించిన వర్క్ షాపులో వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

## హైకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ.. సెప్టెంబర్ 16న తీర్పు

హైదరాబాద్, ఆగస్టు 21: తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ఢిల్లీ పోలీస్ స్టేషన్ వద్ద రాహుల్ గాంధీ ధర్నా

## పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్

**న్యూఢిల్లీ,ఆగస్టు 21:** కేంద్ర ఢిల్లీలో శుక్రవారం రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా పెల్లెట్ గన్ గాయాలయ్యాయని ఆరోపిస్తున్న 19 ఏళ్ల సాహిల్ లోచబ్‌తో కలిసి కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. సాహిల్ లోచబ్‌కు జూలై 20న జరిగిన 'చలో సంసద్' మార్చ్‌లో పెల్లెట్ గన్ గాయాలయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తన ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని సాహిల్ ఆరోపించాడు.మొదట రాహుల్ గాంధీ, సాహిల్ కలిసి కనాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లోని డీసీపీ కార్యాలయానికి వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. ఇప్పటివరకు పోలీసులు తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని కూడా రాహుల్ గాంధీ కోరినట్లు కాంగ్రెస్ తెలిపింది. అయితే ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని కాంగ్రెస్ ఆరోపించడంతో రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్ వెలుపల ధర్నాకు కూర్చున్నారు. "ఎఫ్ఐఆర్ లేదు.. న్యాయం లేదు.. అందుకే ఇక్కడే కూర్చున్నాం" అంటూ కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. డీసీపీ ఇప్పటికీ దర్యాప్తు అధికారిని నియమించలేదని, ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిజాప్యం కాదని, న్యాయం నిరాకరించడమేనని వ్యాఖ్యానించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు అక్కడి నుంచి వెళ్లబోమని తెలిపింది. జూలై 24న సాహిల్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ కీలక ఆరోపణలు చేశారు. జూలై 20న



పార్లమెంట్ వైపు జరిగిన మార్చ్‌లో ఢిల్లీ పోలీసులు పెల్లెట్ గన్స్ ఉపయోగించారని ఆయన ఆరోపించారు. అయితే ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండించింది. తనకు జరిగిన గాయాలను కూడా రాహుల్ గాంధీ మీడియాకు చూపించారు. విద్యార్థులపై లాఠీచార్జి జరిగిందని, పెల్లెట్ గన్స్ ఉపయోగించారని ప్రభుత్వం అంగీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. తర్వాత మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఆందోళనకారులపై జరిగిన "దారుణ దాడి"కు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని, దీనిపై జవాబుదారీతనం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్మూర్ నియోజక సమస్యలపై..

## మంత్రి పొంగులేటి సానుకూల స్పందన

**నిజామాబాద్, ఆగస్టు 21:**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ మండలంలోని ఆదర్శ గ్రామమైన అంకాపూర్ గ్రామాన్ని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సందర్శించారు. అంకాపూర్ లో కొనసాగుతూ అసంపూర్తిగా నిలిచి పోయిన డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలను,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సొంత గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను మంత్రి పొంగులేటి ఆదేశించారు. పనులను వేగవంతం చేస్తూ, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్‌లో నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్‌ల మిగులు లబ్ధిదారులకు డబుల్ బెడ్రూంల లో అసంపూర్తి నిర్మాణ పనులను పూర్తిగా నిర్మాణం చేయించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొంగులేటి దృష్టికి తెచ్చారు. ఆలూరు ఎమ్మార్వో కార్యాలయానికి భవనం, ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర మంత్రిని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిధులు మంజూరుకు అనుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారు. దీంతో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అంకాపూర్ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు ఆదర్శ గ్రామంలో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకంగా దృష్టి సారించి సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక హో



దాలో నిధులు కేటాయించాలని అంకాపూర్ గ్రామ సర్పంచ్ దేవేందర్ రెడ్డిరాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాళవియ, ఆర్మూర్ తాసిల్దార్ సత్యనారాయణ, ఎస్ హెచ్ ఓ సత్య నారాయణ గౌడ్, ఆర్మూర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, ఆర్మూర్ మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లు యామాద్రి కవిత భాస్కర్, బొట్టు రాజు, శ్రీనివాస్, శ్రావణ్ గౌడ్, అనూష అరుణ్, బిజెపి నాయకులు అంకాపూర్ సురేష్ రెడ్డి, జాన్కంపేట్ సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామానికి వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్ నర్మే నవీన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# బొద్దింకల్ని తరిమికొట్టిన ప్రజలు..

## పాకిస్తానీలు, నక్సల్స్ అంటూ నినాదాలు..

**న్యూఢిల్లీ,ఆగస్టు 21:**రాజస్థాన్ జైపూర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల తనిఖీకి వెళ్లిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యక్తుల్ని గ్రామస్తులు తరిమికొట్టారు. ఈఘటనపై సీజేపీ నేతలు మాట్లాడుతూ.. బీజేపీగుండాలే దాడి చేశారని ఆరోపించారు. అయితే బీజేపీ మాత్రం గ్రామస్తులే సీజేపీ టీమ్‌ను వ్యతిరేకించారని అంటోంది. మరోవైపు, గ్రామస్తులు తమకు బీజేపీ, కాంగ్రెస్ ఏ పార్టీతో సంబంధం లేదని చెప్పారు.జైపూర్‌లోని బాగ్రూ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రాంపురా-కన్వార్‌పురా గ్రామంలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. సహవ్యవస్థాపకుడు ఆశుతోష్ రాంకా నేతృత్వంలోని బృందం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించేందుకు గ్రామానికి వెళ్లింది. వైరల్ అవుతున్న వీడియోల్లో సీజేపీ కార్యకర్తల్ని గ్రామంలోని ప్రజలు దూషిస్తూ, వారిపై దాడిచేస్తున్న దృశ్యాలు కనిపించాయి. కొందరు వ్యక్తులు వారిని " అర్బన్ నక్సల్స్", "దేశ వ్యతిరేకులు", "పాకిస్తానీలు" అంటూ నినాదాలు చేశారు. దాడి తర్వాత సీజేపీ బృందం పాఠశాలను సందర్శించకుండా వెళ్లిపోయింది. ఈ దాడిపై అశుతోష్ రాంకా మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కొన్నేళ్లుగా పశువుల కొట్టంలోనే నడుస్తోందని ఆరోపించారు.

గత ఏడాది కూడా తాము ఆస్కూల్‌ను పరిశీలించామని,ఈసారి వెళ్లే విషయాన్ని ముందుగా పోలీసులకు చెప్పామని అన్నారు. అయితే, తమ కార్యకర్తలపై దాడి జరిగిందని,కార్లను ధ్వంసం చేశారని, ఫోన్లు పగలగొట్టారని ఆరోపించారు. ఒక మహిళపై దాడి జరిగిందని, తమ







టీమ్‌లో ఓ వ్యక్తి చేతికి ఫ్రాక్చర్ అయిందని తెలిపారు. నాయకులు ఉన్నారని అశుతోష్ రాంకా ఆరోపించారు. గ్రామస్తులు దాడి చేయలేదని, బయట నుంచి కొంతమందిని తీసుకువచ్చి హింసను ప్రేరేపించారని, స్థానిక బీజేపీ కౌన్సిలర్ కొందరు వ్యక్తులకు డబ్బులు పంచుతున్నట్లు తమకు సమాచారం ఉందని ఆయన సోషల్ మీడియాలో ఆరోపించారు. అయితే, బీజేపీ ఈ ఆరోపణల్ని ఖండించింది. గ్రామస్తులే సీజేపీ రాకను వ్యతిరేకించారని ఎమ్మెల్యే స్వామి బాలముకుందాచార్య అన్నారు. పిల్లల విద్యకు అంతరాయం కలిగించే వాతావరణాన్ని సృష్టించేందుకు సీజేపీ ప్రయత్నిస్తోందని చెప్పారు

# స్పేస్ సెక్టార్ యువ పారిశ్రామికవేత్తలతో ప్రధాని మోడీ భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 21:ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత అంతరిక్ష రంగంలో సరికొత్త ఆవిష్కరణలతో దూసుకుపోతున్న యువ పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సవాళ్లతో కూడిన అంతరిక్ష రంగంలోకి సాహసోపేతంగా అడుగుపెట్టి, ప్రభుత్వ అంతరిక్ష సంస్కరణలపై నమ్మకంతో నిరంతరం కృషి చేస్తున్న యువతను "భారత అంతరిక్ష రంగానికి యువశక్తి (యువ ఊర్జ)"గా ప్రధాని కొనియాడారు. స్టార్టప్‌ల భాగస్వామ్యం, ప్రైవేట్ రంగానికి ప్రోత్సాహం అందించడం వల్లే గత కొన్నేళ్లలో దేశీయ అంతరిక్ష రంగం అద్భుతమైన ప్రగతిని సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీ సందర్భంగా వివిధ స్పేస్ స్టార్టప్‌ల ప్రతినిధులు తాము చేపడుతున్న అత్యాధునిక ప్రాజెక్టులు, సాంకేతిక పరిశోధనలపై ప్రధానికి సమగ్ర ప్రదర్శనలు ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంతరిక్ష సంస్కరణలుతమఎదుగుదలకు, నూతన ప్రాజెక్టుల రూపకల్పనకు ఎంతో దోహదపడ్డాయని స్టార్టప్ ప్రతినిధులు ప్రధాని వద్ద హర్షంవ్యక్తం చేశారు. దేశ భవిష్యత్ అంతరిక్ష సామర్థ్యాలను బలోపేతం చేసే ఈ ప్రయాణంలో



భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ స్టార్టప్‌లకు అండగా ఉంటుందని ప్రధాని మోడీ భరోసా ఇచ్చారు. ప్రపంచ దేశాలకు గట్టి పోటీనిస్తూ, వినూత్నమైన, వాణిజ్యపరంగా అత్యంత లాభదాయకమైన (కమర్షియల్లీ వయబుల్) అంతరిక్ష నమూనాను అందించే సత్తా భారతదేశానికి ఉందని ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా స్పష్టం చేశారు.

# వీడియోల కోసమే.. రాహుల్ డ్రామాలు

## - బీజేపీ నేతల విమర్శలు..





**న్యూఢిల్లీ,ఆగస్టు 21:**ఢిల్లీ జంతర్ మంతర్ విద్యార్థి నిరసనల సమయంలో పెల్లెట్ గన్స్ ఘటనపై రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలో మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ ఘటనలో గాయపడిన సలేహ్, అతడి తల్లితో కలిసి పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్, డీసీపీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అయితే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధర్నాపై బీజేపీ నేతలు ఘాటుగా స్పందించారు. కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ 'ఎక్స్'లో ఘాటు విమర్శలు చేశారు. సుప్రీంకోర్టు స్వయంగా ఒక కమిటీని ఏర్పాటు చేస్తోందని, అయినప్పటికీ రాహుల్ గాంధీ కేవలం నాటకం ఆడటానికే పోలీస్ స్టేషన్లు, డీసీపీ కార్యాలయాలకు వెళ్తున్నారనే విషయం దేశ ప్రజలకు బాగా తెలుసని ఆయన అన్నారు.

రాహుల్ గాంధీ కేవలం నాటకాలు మాత్రమే ఆడగలరని గిరిరాజ్ సింగ్ అన్నారు.బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ అరాచక రాజకీయాలకు పాల్పడటం దురదృష్టకరమని అన్నారు. అనుమతి లేకుండా ముందస్తు నోటీసులు లేకుండా పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద దర్నా చేస్తున్నారని, వందేమాతర గీతంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి నుంచి ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు


ఈ చర్యకు పాల్పడిందని ఆరోపించారు. యావత్ దేశం రాహుల్ గాంధీ నీచరాజకీయాలు చూస్తోందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాఅన్నారు. రాహుల్ గాంధీ నిరసనన్యాయం, పిల్లల కోసమో కాదని కేవలం వీడియో ఫుటేజ్ కోసమే అని అన్నారు.

# షావుకారి జానకి మృతిపట్ల

## సీఎం రేవంత్ తీవ్ర సంతాపం

**హైదరాబాద్,ఆగస్టు 21:**సినిమా రంగంలో తనకంటూ ప్రత్యేక పేరును సంపాదించుకున్న షావుకారి జానకీ ఈ రోజు కన్నుమూశారు. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో తనదైన నటనతో విశేష ఖ్యాతి గడించి, పద్మశ్రీ పురస్కార గ్రహీతగా మారిన షావుకారు జానకి మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే నాటకాల్లో విభిన్న పాత్రలు పోషిస్తూ కళారంగ ప్రవేశంచేసిన ఆమె.. దాదాపు ఏడు దశాబ్దాల పాటు చలనచిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేశారని సీఎం కొనియాడారు. 'షావుకారు' చిత్రంలో అద్భుతమైన నటనను కనబరిచి ఆ పేరిటే ప్రేక్షకుల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తుచేసుకున్నారు.

తెలుగు,తమిళం, కన్నడ భాషల్లోనే కాకుండా హిందీ, మలయాళ చిత్రాలతో కలిపి దాదాపు 400కు పైగా చిత్రాల్లో నటించి అశేష ప్రేక్షకాదరణ పొందారని ప్రశంసించారు. షావుకారు జానకి పోషించిన వైవిధ్యభరితమైన పాత్రలు, ఆమె ప్రదర్శించిన భావోద్వేగాలు సినీ చరిత్రలో ఎల్ల





ప్పుడూ నిలిచిపోతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆమె మరణం భారతీయ సినీరంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత నటి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

# డీలిమిటేషన్‌పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు?

**న్యూఢిల్లీ,ఆగస్టు 21:**మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లు విషయంలో కేంద్రం ఏం చేయనుందన్న అంశంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు పెడతారన్న అంచనాలు మొదట్లో వెలువడినా పేపర్ లీక్ అంశం వివాదాస్పదం కావడంతో డీలిమిటేషన్ అంశం తెరమరుగైనట్టు కనిపించింది. అయితే, డీలిమిటేషన్ కోసం కేంద్రం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందన్న అంచనాలు ప్రస్తుతం వెలువడుతున్నాయి.నిన్న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో అమిత్ షా నియోజకవర్గ పునర్విభజన అంశాన్ని ప్రస్తావించారు. డీలిమిటేషన్‌ను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం ఈ సమావేశం తరువాత మెత్తబడినట్టు ప్రచారం మొదలైంది. సమావేశం అనంతరం విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో రాష్ట్రాల వాటా తగ్గకుండా రక్షణ కల్పించాలని అన్నారు. ఇక దక్షిణాది వాటా తగ్గకుండా ఉంటే డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాల్సినఅవసరం లేదనే అభిప్రాయంలో డీఎంకే కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఇటీవలి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ఆగస్టు 13వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే. ఆ తరువాత సభను ప్రోరోగ్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకూ ఆ దిశగా ఎలాంటి చర్య లేకపోవడంతో కేంద్రం ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ పెరిగింది.

# జ్యుడీషియల్ సర్వీస్‌కు ప్రాక్టీస్ ఏడాదే.. సుప్రీం

**న్యూఢిల్లీ,ఆగస్టు 21:**జ్యుడీషియల్ సర్వీసుల్లోకి నేరుగా ప్రవేశించాలనుకునే న్యాయ విద్యార్థులకు సుప్రీంకోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు మూడేళ్ల న్యాయవాద వృత్తి ప్రాక్టీస్ నిబంధనను ఒక సంవత్సరానికి తగ్గించింది. మూడేళ్ల ప్రాక్టీస్ నిబంధనను తొలగించాలన్న అభ్యర్థనను పూర్తిగా తోసిపుచ్చినప్పటికీ, యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని మార్పులు చేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఆగస్ట్ జార్జ్ మసీహ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

ఈ అంశంపై జస్టిస్ వినోద్ చంద్రన్ భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) పోస్టుల ప్రత్యక్ష నియామకాలకు కనీస అనుభవం ఉండాలన్న ప్రాథమిక ఉద్దేశాన్ని సమర్థిస్తూనే, నిబంధనలు కఠినంగా ఉండి యువ లా గ్రాడ్యుయేట్లకు ఇబ్బంది కలగకూడదని



సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. 2025 మే 20 నుంచి 2027 మార్చి 31 మధ్య వెలువడే సివిల్ జడ్జి పరీక్షల నోటిఫికేషన్లకు హాజరయ్యేలా గ్రాడ్యుయేట్లకు ఎటువంటి ప్రాక్టీస్ అనుభవం లేక పోయినా దరఖాస్తు చేసుకునేందుకు సుప్రీంకోర్టు మినహాయింపునిచ్చింది. ఈ కాలంలో ఎంపికైన అభ్యర్థులు నేరుగా ట్రెయినీ జ్యుడీషియల్ ఆఫీసర్లుగా నియమితులవుతారు. అలానే వీరు స్టేట్ జ్యుడీషియల్ అకాడమీలో ఒక సంవత్సరం పాటు శిక్షణ పొందాలి.


# సంపాదకీయం

## కాలేయ వ్యాధి పట్ల అవగాహన అవసరం...

కాలేయం మెదడు తరువాత శరీరంలో రెండో అతిపెద్ద, రెండో అత్యంత క్లిష్టమైన అవయవం. కాలేయం జీవక్రియలను, జీర్ణవ్యవస్థను నియంత్రించుటలో, శరీరంలోని వ్యర్ధపదార్థాలను తొలగించుటలో ఎంతగానో సహాయం చేస్తుంది. రోగ నిరోధక శక్తి, జీర్ణక్రియ, జీవక్రియ, గ్రహించిన పోషకాల నిల్వ, విసర్జనకు సంబంధించిన కీలకమైన విధులను నిర్వహించడానికి ఇది బాధ్యత వహిస్తుంది. ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం (హెపటైటిస్) ప్రతి ఏటా జూలై 28న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వైరల్ హెపటైటిస్ గురించి అవగాహన పెంచడం, హెపటైటిస్ నిర్మూలించేలా ప్రపంచం నలుమూలల ఉన్న ప్రజలను ప్రోత్సహించడం, అలాగే హెపటైటిస్ తో బాధపడుతున్న లక్షలాది మందిని గుర్తించే లక్ష్యంతో ఈ రోజును ఏర్పాటు చేశారు. హెపటైటిస్-బి వైరస్ ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యుల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజు (జూలై 28) నాడు జరుప బడుతుంది. ప్రతి సంవత్సరం 100కి పైగా దేశాలలో ప్రదర్శనలు, ప్రచారాలు, కచేరీలు, టాక్ షోలు, ఫ్లాష్ మాబ్స్, టీకా డ్రైవ్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహించ బడుతాయి. 2004, అక్టోబరు 1న యూరోపియన్, మిడిల్ ఈస్టర్న్ పేషెంట్ గ్రూప్స్, బేబీ మురియెల్ సమన్వయంతో అంతర్జాతీయ హెపటైటిస్ సి అవగాహన దినోత్సవం జరిగింది. వేరువేరు సమూహాలు వేర్వేరు తేదీలలో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ఈ కారణంగా 2008లో వివిధ ప్రాంతాలలోని రోగుల సమూహాల సహకారంతో ప్రపంచ హెపటైటిస్ అలయన్స్ సంస్థ మే 19ను మొదటి ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవంగా ప్రకటించింది. కాలేయ వ్యాధి దినోత్సవం నిర్వహించాలన్న ఆలోచన కటక్ లో వచ్చింది. హెపటైటిస్-బి వైరస్ ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యుల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజైన జూలై 28న ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని కటక్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ ప్రతిపాదించాడు. 2010, మే నెలలో జరిగిన 63వ ప్రపంచ ఆరోగ్య సభలో ఈ ప్రతిపాదన ఆమోదించబడి, జూలై 28న పంచ కాలేయ వ్యాధి దినోత్సవంగా ప్రకటించ బడింది. కాలేయ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వందల మిలియన్ల ప్రజలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ వ్యాధి తీవ్రత వల్ల దీర్ఘకాలిక వ్యాధికి గురై ప్రతి సంవత్సరం 1.34 మిలియన్ల మంది చనిపోతున్నారు. బాధితుల్లో 12.22 శాతం మంది 30 ఏళ్లలోపు వారుంటే... 40 ఏళ్లలోపు వారు 25.8 శాతం, 50 ఏళ్లలోపు వారు 28.10 శాతం, 60 ఏళ్లలోపు వారు 21.74 శాతం ఉండడం గమనార్హం. సాధారణంగా మద్యం, మాంసం, ఆయిల్ ఫుడ్ అతిగా తీసుకునేవారే ఎక్కువగా కాలేయ జబ్బుల బారిన పడుతుంటారు. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే కనీస/తక్కువ బరువుతో ఉన్నవారు... ఎలాంటి దురలవాట్లు లేనివారు సైతం ప్రస్తుతం ఫ్యాటీ లివర్‌తో బాధ పడుతున్నారు. ఇలా ప్రతి 10 మందిలో ఐదారుగురు ఈ సమస్యతో బాధ పడుతుండడం ఆందోళన కలిగించే అంశం. మద్యపానం, ధూమపానం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఊబకాయం మొదలైన వాటితో సహా జన్యు లేదా జీవనశైలి కారకాలు కాలేయానికి హాని కలిగిస్తాయి. కాలేయ మార్పిడి తప్పనిసరి అయిన పరిస్థితుల్లో, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అవసరమైన వారికి తమ కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చినా... వయసు, బ్లడ్‌గ్రూప్ మ్యాచింగ్ కావడం లేదు. ఒకవేళ మ్యాచ్ అయినా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా లైవ్ డోనర్ సర్జరీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో చికిత్సలు జరగడం లేదు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలలో ఎక్కువ శాతం కృత్రిమ క్రొవ్వులు, కృత్రిమ చక్కెరలు ఉంటాయి, ఇవి ఆరోగ్యనీ పై పెను ప్రభావాన్ని చూపించ గలవు. ఊబకాయం, అస్తవ్యస్త జీవ క్రియలు, జీర్ణాశయ పని తీరు మందగింపు, మూత్రాశయ సంబంధిత సమస్యలు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హెచ్చు మీరడం, రక్త పోటు, హృదయ సంబంధిత వ్యాధులు మొదలైన వాటికి కారణనీ అవుతుంటాయి. ఉప్పు అధికంగా తీసుకోవడం కాలేయ కణాలకు కూడా అసౌకర్యాన్ని కలిగించి ఫైబ్రోసిస్ కు దారితీస్తుంది. ముఖ్యంగా డీప్ ఫ్రై చేసిన , నిల్వ ఉంచిన ఆహార పదార్థాల కారణంగా శరీరంలో అధిక క్రొవ్వులు పేర్కొని పోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. మాంసంలో ఉండే అధిక ప్రోటీన్, అధిక క్రొవ్వులు కాలేయానికి తీవ్రమైన ప్రభావాలను ఇస్తుంటాయి. సాఫ్ట్ డ్రింక్స్ లో ఎక్కువ మోతాదులో కృత్రిమ చక్కెరలు, కార్బోనేటెడ్ మిశ్రమాలతో నిండి ఉంటుంది. అనగా కార్బన్ డై ఆక్సైడ్ మోతాదు ఎక్కువగా ఉంటుంది. ఈ కృత్రిమ చక్కెరలు, మరియు కార్బన్ డై ఆక్సైడ్ రెండూ ఆరోగ్యానికి మంచివి కావు. ముఖ్యంగా వీటి ప్రభావం కాలేయం మీద ఖచ్చితంగా ఉంటుంది. నోటిద్వారా తీసుకున్న ఏ ఆహారమైనా అది ఖచ్చితంగా కాలేయానికి ఏదో ఒకరూపంలో చేరుతుంది. కావున తీసుకునే ఆహార ప్రణాళికలో భాగంగా తృణ ధాన్యాలు, ప్రోటీన్లు, పాల పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ఆరోగ్యకర క్రొవ్వు పదార్థాలు ఉండేలా చూసుకోవడం ద్వారా కాలేయం ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్త తీసుకోవచ్చు.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# జీవకోటి రక్షణకు ప్రకృతి పరిరక్షణే మార్గం



ప్రకృతి అనేది మానవ జీవనానికి మూలాధారం. జీవానికి అవసరమైన గాలి, నీరు, ఆహారం, నివాసం, ఔషధం, జీవవైవిధ్యం అన్నీ ప్రకృతికి మనం ఋణపడి ఉన్న అంశాలే. భారతీయ సంస్కృతిలో ప్రకృతిని తల్లిగా భావించి ఆరాధించడం పరంపరగా కొనసాగుతోంది. అయితే ఆధునిక యుగంలో మానవుడు అభివృద్ధి పేరిట ఆ తల్లినే గాయ పరుస్తున్నాడు. అరణ్యాల తొలగింపు, నదుల కాలుష్యం, వాయు మాలిన్యం, వన్యప్రాణుల ఉనికికి ముప్పు, జీవ జాతుల అంతరించటం వంటి ప్రకృతి విధ్వంసక చర్యలు భూమిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం జూలై 28న నిర్వహించబడే ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం మానవ సమాజాన్ని మేల్కొలిపే ఆవశ్యకతగా మారింది. ఈ దినోత్సవం ప్రకృతికి గౌరవం చెల్లించడవే కాదు, భావితరాల కోసం సహజ వనరులను సంరక్షించాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుంది. ప్రకృతి పరిరక్షణ అంటే కేవలం పచ్చదనం కాదని, అది వర్షాలు, పర్వతాలు, నేల, సముద్రాలు, గాలి, వాటిలో నివసించే జీవ సముదాయం అంతా కలసి ఒక సమగ్ర జీవవ్యవస్థ అని తెలుసుకోవాలి. ఈ వ్యవస్థను ధ్వంసం చేయడం మానవుని భవిష్యత్తును అంధకారంలో నెట్టే చర్య. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఐక్యరాజ్యసమితి, యునెస్కో, జఔఇఖ, చిచిఈ నివేదికల ప్రకారం గత శతాబ్దంలో ప్రపంచ అడవుల విస్తీర్ణం సుమారు 30 శాతం తగ్గింది. ప్రతీ ఏడాది 13 మిలియన్ హెక్టార్ల అటవీ భూమి మాయమవుతోంది. పచ్చదనం తగ్గడంతో భూమి మీద హరిత కవరేజ్ తగ్గిపోతుంది. పర్యావరణ సమతుల్యత కోసం అవసరమైన వృక్షజాలం ధ్వంసమవుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, సముద్ర కాలుష్యం పెరుగు తున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వర్షపాతం అసమానంగా మారడం, అధిక ఉష్ణోగ్రతలు, హిమనదుల కరుగుదల వంటి పరిణామాలు మానవాళికి హెచ్చరికలుగా మారుతున్నాయి. భారతదేశ పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 2024 నివేదిక ప్రకారం ఒక్క ఏడాదిలోనే 1.6 లక్షల హెక్టార్ల అటవీ భూమి విపత్తులకు గురైంది. గంగానది కాలుష్య స్థాయిలో ప్రపంచంలో అత్యంత కలుషిత నదుల జాబితాలో కొనసాగుతోంది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబయి వంటి మహానగరాల్లో గాలి నాణ్యత సూచిక ప్రమాదకరంగా ఉంది. తాగునీటి సమస్య, వర్షాల లోపం, నేలపరాగ నష్టాలు తీవ్రంగా విజృంభిస్తున్నాయి. వన్యప్రాణుల ఆవాసాలను ఆక్రమణ, తవ్వకాలు ధ్వంసం చేస్తున్నాయి. ఇది భావితరాల జీవన హక్కుపై స్పష్టమైన దాడి. ఈ సంక్షోభంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల భాగస్వామ్యం అత్యవసరం. జలశక్తి అభియాన్, అంఓఖం, గ్రీన్ ఇండియా మిషన్, నేషనల్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్, లైఫ్ (ఒతిఈఇ ? ఒతిటవ బబిఎశ్రీవ టనీతీ ఇనిలతితీనీనిఎవనిబి) వంటి పథకాలు ప్రజల సహకారంతోనే సఫలమవుతాయి. ప్రకృతి పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు. ప్రతి వ్యక్తి బాధ్యతగా తీసుకోవాల్సిన తాత్విక, నైతిక, సామాజిక కర్తవ్యంగా ఇది మారాలి. ప్రతి ఒక్కరూ చిన్న చిన్న చర్యల ద్వారా ప్రకృతిని కాపాడే సాధ్యమైన మార్గాలను పాటించాలి. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, అవసరమైనప్పుడు మాత్రమే విద్యుత్ వినియోగించడం, నీటి వృథా నివారించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, పర్యావరణ బోధన విద్యార్థులకి అందించడం, స్థానిక స్థాయిలో వన్యజీవ సంరక్షణ ఉద్యమాలలో పాల్గొనడం వంటి సాధారణ చర్యలు సమష్టిగా మారితే విప్లవాత్మక ఫలితాల దారి చూపగలవు. మన భారతీయ సంస్కృతి ప్రకృతిని దేవతలుగా భావించిన అనాదిగా అరణ్యాలకు అర్చనలు, నదులకు పూజలు, పర్వతాలకు నమస్కారాలు అన్నీ మన జీవన విధానంలో భాగంగా కొనసాగాయి. ప్రకృతికి అనుకూలంగా జీవించడమే నిజమైన పూజ. ఆధునిక శాస్త్రజ్ఞానం ప్రకృతిపై ఆధారపడే మానవ మనుగడను నిరూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఒక నినాదం కాదు, జీవన విధానంగా మారాలి. ఈ దినోత్సవం ప్రతి ఒక్కరికీ మేల్కొలుపు సందేశంగా ఉండాలి. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు ప్రకృతి విషయంలో బాధ్యతా యుతంగా ప్రవర్తించాలి. విద్యా సంస్థలు పర్యావరణ అవగాహనకు వేదికలుగా మారాలి. కార్పొరేట్ సంస్థలు పచ్చదనం పెంపుకు తమ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలి. మీడియా, సాహిత్యం, కళలు ప్రకృతిని ప్రేమించే శక్తిని సమాజంలో వ్యాపింప జేయాలి. సంస్కృతిగా, శాస్త్రంగా, విధిగా ప్రకృతి పరిరక్షణను నమ్మకం, కృషిగా మార్చుకోవాలి. ఇప్పటికే మనం మించిన నష్టాన్ని ప్రకృతికి కలిగించాం. ఇకనైనా ఆగాలి. మనం చేసే ప్రతి చిన్న చర్య భావితరాలకు భద్రమైన భూమిని అందించే దిశగా ఉండాలి. భూమి మనది. బాధ్యత మనది. భవిష్యత్తు మన చేతిలో ఉంది. ఇంకో భూమి మనకు లేదు. ఇదే మన జీవనాధారం. ప్రకృతిని కాపాడడం అనేది మనకు ప్రత్యామ్నాయము లేని అవసరం. ఇప్పుడు మేల్కొంటే రేపు మనకు భద్రత ఉంటుంది. ఈ దినోత్సవం ద్వారా మానవతా బోధనతో కూడిన ప్రకృతి పరిరక్షణ చైతన్యాన్ని ఏర్పరచుకుందాం.

## గళమెత్తిన యువత ఉలిక్కిపడ్డ పాలకవర్గం!

పోటీ పరీక్షలపై నమ్మకం దెబ్బతింటే, అది కేవలం విద్యార్థుల భవిష్యత్తునే కాదు.. మొత్తం విద్యా వ్యవస్థ విశ్వసనీయతను ప్రశ్నార్థకంగా మారుస్తుంది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు దారితీయగా, పరీక్షల్లో పారదర్శకత, జవాబుదారీతనం, వ్యవస్థాగత సంస్కరణల కోసం యువత చేపట్టిన ఉద్యమం జాతీయ చర్చగా మారింది. ఈ ఉద్యమం కేవలం ఒక పరీక్ష గురించే కాదు.. న్యాయమైన అవకాశాలు, బాధ్యతాయుత పాలన, ప్రజా స్వామ్య విలువల కోసం సాగిన పోరాటంగా నిలిచింది. అయితే ప్రభుత్వం తగిన విధంగా స్పందించక పోవడం, ఈ ఉద్యమంపై ఫాసిస్ట్ ప్రభుత్వ అణిచివేతతో రణరంగంగా మారింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ దేశ ప్రజలను కలిచి వేసింది. మూడు రోజుల పాటు జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలు, ర్యాలీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఇర కాటంలోకి నెట్టింది. పరీక్షల్లో పారదర్శకత లేకపోతే విద్యా వ్యవస్థతో పాటు ప్రభుత్వాల విశ్వసనీయత కూడా దెబ్బతింటుంది. 2022 తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ లీకేజీ ఇందుకు ఉదాహరణ. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కొన్ని సంస్కరణలను ప్రకటిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడనివ్వమని హామీ ఇచ్చారు. పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, సురక్షితంగా మార్చేందుకు చట్టపరమైన చర్యలు తీసుకున్నామని, పేపర్ లీక్‌లకు పాల్పడిన వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టం?2024ను మరింత కఠినతరం చేసే సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ, పేపర్ లీక్ నేరాలకు గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్ష, ?10 కోట్ల వరకు జరిమానా, కనీస జైలు శిక్షను 3 ఏళ్ల నుంచి 5 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలు చేశారు. పేపర్ లీక్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నారు. పేపర్ లీక్ మాఫియాలు, కోచింగ్ సెంటర్లు, మధ్యవర్తులు, పరీక్షా వ్యవస్థలో అక్రమాలకు సహకరించే సంస్థలపై మరింత కఠిన చర్యలు తీసుకునేలా చట్టాన్ని బలోపేతం చేయనున్నారు.. ఈ బిల్లును త్వరలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం చట్టాలు ఎంత కఠినంగా ఉన్నప్పటికీ, వాటి సమర్థ అమలు, దర్యాప్తు వేగం, జవాబుదారీతనం కూడా అంతే ముఖ్యమని అంటున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ చేపట్టే ఈ సంస్కరణలు ప్రజా డిమాండ్‌ను సంతృప్తి పరచలేకపోయాయి.. దేశ విద్యా వ్యవస్థకు బాధ్యత వహిస్తున్న మంత్రి నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలనేది యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు ప్రధాన డిమాండ్‌గా మారింది. ఎట్ట కేలకు నిన్న విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారు. ఇది యువత నైతిక విజయమే.. అయితే యువత భవిష్యత్తుకు న్యాయం జరగాలంటే ప్రజాభిప్రాయంతో వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు, శాశ్వత పరిష్కారాలు అవసరం. అణచివేత పరిష్కారం కాదని గుర్తెరగాలి.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని చెప్పే ప్రభుత్వాలే, యువత పారదర్శకత, న్యాయం కోరితే పోలీస్ లాఠీ చార్జీలు, అరెస్టులు, నిర్బంధాలతో స్పందించడం ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మొన్న జంతర్ మంతర్ వద్ద యువతపై జరిగిన దాడి ఇందుకు నిదర్శనం. ఈ ఘటనలు అణగారిన వర్గాల స్వరాన్ని అణచివేయడంతో పాటు సామా జిక, రాజకీయ ఆధిపత్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. మరో వైపు యువత పోరాటంపై బురదజల్లే ప్రయత్నాలు కూడా జరిగాయి. అయినా జెన్ జీ యువత నికార్సైన పోరాటం ప్రభుత్వాలను కదిలించింది. తమ భవిష్యత్తు గురించి మాట్లా డితే వినే ప్రభుత్వం కావాలా? లేక ప్రశ్నించే స్వరాన్ని అణచివేసే వ్యవస్థ కావాలా? అని యువత పోరాటం అల్టిమేటం జారీ చేసింది. ఎట్టకేలకు ప్రభుత్వం తలొగ్గి సీజేపీ పార్టీ నాయకులతో చర్చలు జరిపింది. ఈ చర్చల్లో ప్రధానంగా పరీక్షా వ్యవస్థలో సంస్కరణలు, కఠిన చట్టాలు తీసుకువస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. శాంతియుత నిరసనకారులపై కేసులు పెట్టబోమని పేర్కొన్నది.

## రాజకీయ దురంధరుడు బ్రహ్మానందరెడ్డి



భారత దేశ రాజకీయాలను ఒంటి చేత్తో కొంతకాలం శాసించిన ఇందిరా గాంధీని స్వంత పార్టీ కాంగ్రెస్ నుండి బహిష్కరించింది ఎవరో తెలుసా? ఆయన అపార రాజకీయ అనుభవం కలిగిన నాటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, అదీ ఒక తెలుగు వారు కావడం విశేషం. ఆయనే రాష్ట్ర కేంద్ర రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం కలిగిన దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి, గుంటూరుకు చెందిన కాకలు తీరిన నాయకుడు కాసు బ్రహ్మానందరెడ్డి. ఆనాటి కాంగ్రెస్ పెటెంట్ సింబల్ అయిన ఆవు దూడ గుర్తు కనుమరుగు అయి, నిట్టనిలువునా రెండుగా చీలిన కాంగ్రెస్ చీలి పోయిన ఈ సంఘటన గురించి తెలుసు కోవాలంటే నాలుగు, అయిదు దశాబ్దాల క్రితం నాటికి వెళ్లాల్సిందే.. స్వాతంత్ర్యానంతరం, ఎమర్జెన్సీ ప్రభావ ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఊహించని రీతిలో తొలి ఓటమిని చవి చూసింది. అనంతరం దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు క్రమానుగతంగా జరిగాయి. 1977 లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాసు బ్రహ్మానందరెడ్డి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నేత సిద్ధార్థ శంకర్ రే పోటీ పడ్డ నేపథ్యంలో రాజకీయ చతురతతో బ్రహ్మానందరెడ్డి విజయం సాధించి నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారు. ఆ క్రమంలో ఇందిరా గాంధీతో విభేదాలు తలెత్తాయి. ఇందిర తనవర్గంతో కలిసి సొంత కుంపటి పెట్టుకున్నారు. తర్వాత ఇందిరా కాంగ్రెస్ గా పేరు పెట్టుకున్నారు. అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగి, అలా ఎన్నికైన అతి కొద్ది మంది అధ్యక్షులలో ఆయన ఒకరు. దాంతో 1978 జనవరి 1న ఇందిరను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు అప్పటి అధ్యక్షుడు కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. అలా ఒక వర్గానికి ఇందిరా గాంధీ నాయకత్వం వహించగా, మరో వర్గానికి కాసు సారథ్యం వహించాడు. "ఇందిరా కాంగ్రెస్" కు పోటీగా ఆయన నేతృత్వంలోని పార్టీ ఆయన పేరుతోనే "రెడ్డి కాంగ్రెస్" గా రూపాంతరం చెందింది. కాసు బ్రహ్మానందరెడ్డి (జూలై 28, 1909 – మే 20, 1994) బ్రహ్మానందరెడ్డి 1909 జూలై 28 న గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపాన తూబాడు గ్రామంలో జన్మించారు. పన్నెండటవ ఏట విజయవాడ కాంగ్రెసు సదస్సుకు విచ్చేసిన మహాత్మా గాంధీని సందర్శించారు. గాంధీజీ బోధనలో ప్రభావితుడై జీవితాంతం గాంధీ టోపీ, ఖద్దరు దుస్తులు ధరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సాహచర్యం, బోధనలు అతనిని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపాయి. లా ప్రాక్టీసును పక్కనబెట్టి బ్రిటిషు వారిపై పోరాటానికి నడుం బిగించి, పలు మార్లుపోలీసు లాఠీ దెబ్బలు తిన్నారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1942లో బ్రిటిషు వారికి వ్యతిరేకంగా కాంగ్రెసు పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా, గుంటూరు జిల్లాకు చెందిన తల పండిన రాజకీయ దురంధరుడు కేంద్ర, రాష్ట్రాల్లో మంత్రి పదవులతో పాటు అనేక పార్టీ పదవులను నిర్వహించారు. జిల్లాబోర్డు సభ్యునిగా ఆయన రాజకీయ జీవితం ప్రారంభించి, మొదటి సారిగా 1946 లో మద్రాసు ప్రెసిడెన్సీ శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 1952 లో మద్రాసు రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పల్నాడు నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి, సీపీఐ అభ్యర్థి కోలా సుబ్బారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1955 లో ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఫిరంగిపురం నియోజకవర్గం నుండి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు.

1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆంధ్ర రాష్ట్ర శాసన సభ్యులంతా ఆంధ్రప్రదేశ్ లోనూ సభ్యులుగా కొనసాగారు. ఆ విధంగా బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సభ్యుడై, నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో పురపాలన శాఖ మంత్రిగా, దామోదరం సంజీవయ్య మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ, ఆర్థిక శాఖలు నిర్వహించారు. 1964 ఫిబ్రవరి 29 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఉవ్వెత్తున ఎగసిన అప్పటి తెలంగాణ ఉద్యమం కారణంగా కాసు... 1971 సెప్టెంబరు 15న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. పీవీ నరసింహారావు సీఎం అయ్యారు. అలా కాసు, కేంద్రమంత్రి వర్గంలో 1974 వ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టి, కమ్యూనికేషన్, హోం, పరిశ్రమల శాఖలను నిర్వహించారు. 1978 లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ఇందిరా కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఫలితంగా రెడ్డి కాంగ్రెసును 1980 లో ఇందిరా కాంగ్రెసులో విలీనం చేశారు. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే దీర్ఘకాలిక ప్రాజెక్టుల పనులను పూర్తి చేయించారు. బహుళార్థ సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్ పనులు కాసు హయాంలోనే పూర్తయ్యాయి. సాగర్ నిర్మాణానికి అవసరమైన నిధుల సేకరణకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నాగార్జున సాగర్ మొదటిదశ పూర్తి కాగానే, 1966 ఫిబ్రవరి ఆగస్టు 3న నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారు. రాయలసీమ ప్రాంత వరదాయిని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ ప్రాజెక్టుకు అవసరమైన క్లియరెన్సుల మంజూరు, నిధులు సమ కూర్చడానికి కాసు బ్రహ్మానంద రెడ్డి కృషి చేసారు. పోచంపాడు ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. అప్పట్లో ఎల్.ఐ.సి.నుంచి పది కోట్ల రూపాయల రుణాన్ని తీసుకుని బలహీనవర్గాల వారికి ఇళ్లు నిర్మించారు. ఆయన హయాంలో పంచాయతీ చట్టం అమలులోకి తెచ్చారు. కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన బ్రహ్మానందరెడ్డి 1994 మే 20 న హైదరాబాద్ లో మరణించారు.

స్వాతంత్ర్యానంతరం, ఎమర్జెన్సీ ప్రభావ ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఊహించని రీతిలో తొలి ఓటమిని చవి చూసింది. అనంతరం దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు క్రమానుగతంగా జరిగాయి. 1977 లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాసు బ్రహ్మానందరెడ్డి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నేత సిద్ధార్థ శంకర్ రే పోటీ పడ్డ నేపథ్యంలో రాజకీయ చతురతతో బ్రహ్మానందరెడ్డి విజయం సాధించి నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారు. ఆ క్రమంలో ఇందిరా గాంధీతో విభేదాలు తలెత్తాయి. ఇందిర తనవర్గంతో కలిసి సొంత కుంపటి పెట్టుకున్నారు. తర్వాత ఇందిరా కాంగ్రెస్ గా పేరు పెట్టుకున్నారు.

# ఈ నెల 24 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆటో సేవలు బంద్

## -యుటీయుసి జిల్లా కన్వీనర్ కటారి రాములు వెల్లడి

**నిజామాబాద్ సిటీ , ఆగస్టు 21(ప్రజాగళం )**ఆటో కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 24 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆటో సేవలు నిలిపివేస్తున్నట్లు యుటీయుసి జిల్లా కన్వీనర్ కటారి రాములు వెల్లడించారు. శుక్రవారం యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (యుటీయుసి) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాందేవ్ వాడలోని ఆర్ఎస్పి పార్టీ జిల్లా కార్యాలయంలో ఆటో కార్మికుల సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కటారి రాములు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖలు ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీ నుండి ఆటో సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ యాజమాన్యానికి ఈ-వి ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆటో రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఆటో చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఓలా, ఉబర్, రాపిడో వంటి ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం స్వయంగా ఒక ప్రజా ప్రయోజన యాప్‌ను తీసుకురావాలని సూచించారు. అక్రమంగా ఉబర్ రాపిడో ద్వారా నడుస్తున్న టూ వీలర్ టాక్సీలను వెంటనే నిషేధించి, ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడాలని కోరారు.ఎన్నికల హామీ ప్రకారం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ?12,000 ఆర్థిక సహాయం అందించాలని, ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆటో డ్రైవర్లను ఈ-చలాన్ల నుంచి మినహాయించాలని అన్నారు. జీవో నెం. 263లో పేర్కొన్న మిగిలిన ప్రయోజనాలను వెంటనే అమలు చేయాలని, వాహన సారథి పోర్టల్‌లో




ఆటో డ్రైవింగ్ లైసెన్స్ సదుపాయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.జీవో ఎంఎస్ నెం. 60 ప్రకారం రవాణా వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి చేసిన నిబంధన నుంచి ఆటోలకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. గిగ్, ప్లాట్‌ఫారమ్ ఆధారిత సోషల్ సెక్యూరిటీ బోర్డులో ఆటో, క్యాబ్ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, ఆటో కార్మికులకు యాక్సిడెంట్ బీమాను కొనసాగించడంతో పాటు సాధారణ మరణాలకు కూడా వర్తింపజేయాలని అన్నారు.50 సంవత్సరాలు పూర్తయిన ఆటో కార్మికులకు నెలవారీ పింఛన్ అందించాలని, ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్ కారణంగా అన్ని వర్గాల ఆటో కార్మికులు, ప్రయాణికులు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు, సామాజిక సంస్థలు పూర్తి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ల నరేష్, విన్ను గౌడ్, అబ్దుల్ ముజీబ్, ఇమ్రాన్, బాల ముకుంద, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైలులో అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

## - ఇద్దరి అరెస్ట్... 24 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

## - వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ స్వప్న

**నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 21( ప్రజా గళం )** ఒరిస్సా నుండి షిరిడికి రైలు లో తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 24.3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ స్వప్న వివరాలు వెల్లడించారు శుక్రవారం తెల్లవారు జామున సాయి షిర్డీ ట్రైన్ లో గంజాయి రవాణా జరుగుతుందని విశ్వశనీయ సమాచారం మేరకు ఆర్పిఎఫ్ పోలీసులు, నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ బృందం కలిసి సంయుక్తం గా రైల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.అందులో ఇద్దరు వ్యక్తులు అనుమాస్పదంగా వారి సీటు కింద రెండు సూట్ కేస్ లతో ప్రయాణిస్తుండగా, అనుమానం తో క్షుణ్ణంగా తరిఖీ చేశామన్నారు. సూట్ కేస్ లలో (24.3) కేజీ ల ఎండు గంజాయి గుర్తించడం జరిగిందన్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఎండు గంజాయి ఎక్కడి నుండి ఎక్కడికి రవాణా అవుతుందని, ఎవరిది అని వారిని ప్రశ్నించగా, మేము ఒడిశా నుండి షిర్డీ కి రవాణా చేస్తున్నట్లు వెల్లడించారన్నారు.ఈ రవాణాకు ఒక వ్యక్తి (పేరు తెలియదు)మాకు 10,000 ఇచ్చి షిర్డీ లో ఒక ప్లేస్



వద్ద ఆటో ఆగి ఉంటుంది ఆ ఆటో లో పెట్టి రావాలి అని చెప్పినట్టుగా తమకు వివరించారని ఎస్ హెచ్ ఓ స్వప్న తెలిపారు. ఎండు గంజాయితో పట్టుబడిన వారిలో ఒరిస్సాకు చెందిన . గణేష్ పోలి, దీపక్ సాహు గా గుర్తించడం జరిగిందన్నారు. వారి నుండి రెండు గంజాయితోపాటు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుందామన్నారు. వీరిని కోర్టు లో హాజరుపరిచి రిమాండ్ కు పంపించుటకు పంపడం జరిగిందని స్వప్న తెలిపారు. ఈ తనిఖీలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై మల్లేశ్, ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సిబ్బంది శైలేష్, సలీం, దేవేందర్ తో పాటు ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నట్లు ఆమె తెలిపారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలి....

## - ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి.... - తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియే షన్(ట్రస్మా) ప్రతినిధులు డిమాండ్.... - రూపారెడ్డి హత్య ను ఖండిస్తూ బోధన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల విద్యా సంస్థలయాజమాన్యం భారీ ర్యాలీ...... బోధన్ ఆర్డీవో విజయ కుమారికి వినతి పత్రం అందజేత.....


**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 21: (ప్రజా గళం)**ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు,సిబ్బంది భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా)ప్రతినిధులు డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా శుక్రవారం బోధన్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో,రూపారెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ,ప్రైవేట్ విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీవోను కలిసి వినతి పత్రం అందజేశా రు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరార.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పిల్లలు చెడు అలవాట్లు,వివిధ రకాల వ్యసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ,వారికి మంచి చెడులపై అవగాహన కల్పిం చాలని కోరారు.పాఠశాలల్లో ఉపాధ్యాయులు,విద్యా ర్థులు,తల్లిదండ్రుల మధ్య సమన్వయం పెంచడం ద్వారా ఇటువంటి ఘటనలకు అడ్డుకట్ట వేయవచ్చ న్నారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి,వారి రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ట్రస్మా ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా



అధ్యక్షుడుహొకొడాలి కిషోర్,పట్టణఅధ్యక్షుడుహొహరికృష్ణతో పాటు పలువురు ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల విద్యా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు,సంఘాల ప్రతినిధులు తదిత రులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి. బీజేవైఎం...

**బాన్సువాడ, ఆగస్టు 21, ప్రజా గళం :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం బాన్సువాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారా యణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. నిధులు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారని, పేద, మధ్యతరగతి కుటుం బాలకు చెందిన విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదు వులను మధ్యలోనే నిలిపి వేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయం లో ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ అందించి ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తా మని హామీ ఇచ్చి, అధికారం లోకి వచ్చిన తర్వాత హామీ లను నెరవేర్చడం లేదని విమర్శించారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వం విఫల మైతే రాష్ట్రవ్యాప్తంగా



విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు చేపడతామని హెచ్చరించారు.విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించలేని ప్రభుత్వం వెంటనే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొనాల గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిరంజీవి, ఉమేష్, బీజేపీ రూరల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు హనుమాన్లు, బీర్కూర్ మండల అధ్య క్షుడు సాయికిరణ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు తృప్తిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సాటాపూర్ గేట్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాస్తారోకో....

## - తక్షణమే యూరియా యాప్ రద్దు చేసి పూర్వపద్ధతిలోనే యూరియా ఇవ్వా లి ....రైతులు,నాయకులు డిమాండ్....

**ఎడపల్లి,ఆగస్టు 21:(ప్రజా గళం)**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రం శివారులో ని సాటాపూర్ గేట్ వద్ద గురువారం బోధన్ -నిజామా బాద్ ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో రైతులు,నాయకులు,కార్యకర్తలు రాస్తారోకో నిర్వహిం చారు.సుమారు 20 నిమిషాల పాటు నిర్వహించిన రాస్తారోకో వల్ల బోధన్ -నిజామాబాద్ వైపు వెళ్ళు వాహనాల రాకపోకలు నిలిచి పోవడంతో ట్రాఫిక్ స్థంభించి పోయింది.రాస్తారోకో నిర్వహిస్తున్న స్థలానికి ఎస్ఐ రేణుక,పోలీస్ సిబ్బంది చేరుకొని రాస్తా రోకోను విరామింప చేశారు.అనంతరం పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిపి కొండెం గల శ్రీనివాస్,మండల పార్టీ నాయకులు దుబ్బాక రవీందర్ గౌడ్,ఆకుల శ్రీనివాస్ లు విలేకరులతో మాట్లాడుతూ.. రైతులకు ఎరువుల విక్రయం కోసం ప్రవేశ పెట్టిన యూరియా యాప్ తో గ్రామాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,స్మార్ట్ పోన్ లేక కొందరు,యాప్ తెలియక అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కష్టపడి యాప్ ద్వారా ఎరువులు బుకింగ్ చేసుకున్న రైతులకు సహకా ర సంఘాల ద్వారా ఎరువులు ఇవ్వకుండా,వారికి ఎరువులతో పాటు ఇతర మందులు కొంటేనే ఎరువులు ఇస్తామంటూ మెలిక పెట్టి రైతులను ఆర్థికంగా నష్టపరు స్తున్నారని ఆరోపించారు.ఈ విషయం వ్యవసాయశాఖ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని అన్నారు.రైతులకు యాప్ ద్వారా ఎరువులతో పాటు ఇతర ఉత్పత్తులు తీసుకోవాలని లింక్ పెడుతున్న సహకార సంఘాల పనితీరును నిరసిస్తూ,రాస్తారోకో నిర్వహి



ంచారు.తక్షణమే ఎరువుల బుకింగ్ యాప్ ను రద్దు చేయాలని,ఎరువుల కొంటే ఇతర మందులు కూడా కొనాలని మెలిక పెడుతున్న సహకార సంఘా లపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గైని పోచయ్య, బిఆర్ఎస్ నాయకులు నాగేందర్ రెడ్డి,రాజిరెడ్డి,గడ్డం శ్రీనివాస్, ఆకుల సురేష్.మహేందర్ రెడ్డి, మల్కు స్వామి,ఎంబ రాజేశ్వర్, మల్కన్న,యాదగిరి గౌడ్, సురేష్ గౌడ్,అరుగుల నాగరాజు,మదుగౌడ్,కిష్టపురం రవి,మియా జానీ,యూసుఫ్, షేక్.జావీద్(బాబా),దశరథ్, పాషా ఖాన్,రవిగౌడ్,స్వామి, అల్తాఫ్,జీవన్ రెడ్డి,అల్తాఫ్, లాయక్ అలీ,ముస్తాక్,హస్సేన్, బర్దిపూర్ ప్రవీణ్,అంబం అబ్బయ్య,గిర్ని గంగప్రసాద్, పలువురు పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ బలోపేతనికి కృషి

## - యువజన కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్

**ఆర్మూర్ ఆగస్టు 21 (ప్రజాగళం)** యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ అన్నారు. శుక్రవారం నందిపేట్ మండల కేంద్రంలో ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి యువజన కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ బైండ్ల ప్రశాంత్ మాట్లాడుతూ, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, యువతను పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్‌లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు హరీష్,, మాక్లూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్, నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూడ వెంకటేష్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిరాజీ నాగరాజు, డొంకేశ్వర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వంశీ రెడ్డి తదితరులతో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు అక్బర్, అజార్, గౌతమ్, సందీప్, హరీష్, రాజు, రాకేష్, నరేష్, హైమద్, సంతోష్, అనిల్, ఆదర్శ్, సాయి మరియు పలువురు యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి వాహనాలను విస్తృత తనిఖీలు చేపడు తాం....

## - ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ వెల్లడి...వాహ న పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలి,హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి... ఎస్ఐ సూచన....


**ఎడపల్లి,ఆగస్టు 21: (ప్రజా గళం)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు తమ సంబంధిత వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని,అలాగే హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు.శనివారం నుండి వాహనా లు తనిఖీ చేపడుతున్నట్లు ఆమె తెలిపారు.శుక్రవారం ఎస్ఐ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.రోడ్డు ప్రమాదాలు అరికట్టెందుకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చెప్పట్టిందని అన్నారు.అనేక మంది వాహన పత్రాలు లేకుండా నడుపుతునా న్రని,వాహనాలు చోరిని అరికట్టెందుకు వాహన పత్రాలు తనిఖీ చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.అంతేకాకుండా అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,ఈ ప్రమాదాల లో తలకు తీవ్ర గాయాలు అయ్యి మరణిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఎక్కువ శాతం తలకు గాయాలు అవుతున్నాయని, దీనివల్ల ప్రాణాలు కోల్పోతున్నారని,మరణించిన వ్యక్తి కుటుంబంలోని విషాదం నింపుతున్నాయని అన్నారు. ఇటువంటి ఘటనలు జరుగకుండా ముందస్తుగా పోలీస్ శాఖ తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపా రు.ఇదిలా ఉండగా ఎడపల్లి మండలంలో మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని,తల్లిదం డ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్డు మీదకు పంపు తున్నారని తెలిపారు.కింతమంది యువకులు బైక్ మోటర్,బుల్లెట్ వాహనాల ధ్వని



కాలుష్యం విపరీ తంగా వ్యాప్తి చేస్తున్నారని,కొందరు సైలెన్సర్ లు తొల గించి ద్విచక్ర వాహనాలు అతివేగంగా ప్రమాదకరంగా నడుపుతున్నారని అన్నారు.అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని,వాహనాలు సీజ్ చేసి వాహన యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది అని ఎస్ఐ రమ తెలిపారు.మండల కేంద్రంలో మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని,తాము చేపట్టే తనిఖీలో పట్టీబడితే వాహనం సీజ్ చేసి,ఓనర్ పైన ,వాహనం నడిపిన వ్యక్తి పైన కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రమ హెచ్చరించారు.

# హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## - ఈ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఈరవత్రి రాజశేఖర్




**ఆర్మూర్ ఆగస్టు 21 ( ప్రజాగళం)**పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో పీ డి ఎస్‌యూ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ విద్యార్థులతో కలిసి ర్యాలీగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగిన ర్యాలీ. విద్యార్థులు కొవ్వత్తులతో రూపరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించారు. మానవహారంగా ఏర్పడి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డియర్ ఫౌండేషన్ చైర్మన్ కీరవత్రి రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రూపరెడ్డి దారుణ హత్య అత్యంత దారుణమన్నారు. సమాజానికే తలవంపులు తెచ్చే ఘటనాని, విద్యను దీపంలా పంచిన గురువుకే ఇలా జరగడం అందరిని కలచివేస్తోందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నరేంధర్, నిఖిల్, వచన, ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

**-రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.**

**- కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సమీక్ష.**





**నిజామాబాద్, ఆగస్టు 21 ( ప్రజా గళం ప్రతినిధి )**రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భవేష్ మిశ్రా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఆర్మూర్ సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిలు**

**- అంకాపూర్ లో ఫ్రైడే డ్రై డే**



**ఆర్మూర్ ఆగస్టు 21 ( ప్రజాగళం)**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్మూర్ వైద్య సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిలు అన్నారు. శుక్రవారం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అంకాపూర్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ సభ్యులకు అధికారి సాయిలు ప్రజలతో మాట్లాడుతూ,, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలు, లార్వా నిల్వలను పరిశీలించిరు .ఇంట్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. కుటుంబంలో జ్వరాలు వ్యాధులు ఉన్నాయా అంటూ తెలుసుకుంటూ సర్వే నిర్వహించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో డ్రైనేజీల్లో,నీరు నిలువ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్, తిమ్మాపాస్ ద్రావణాన్ని చెల్లించారు. దోమ పెరిగే ప్రాంతాలను గుర్తించి స్ప్రే చేయించారు . గ్రామంలోని ప్రజలకు ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అంకాపూర్ సర్పంచ్ అంక్సాపూర్ దేవేందర్. దేగాం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఎండి హాఖిల్, సంతోష్, రాజ్యలక్ష్మి, రేఖ , ఆశాలు గ్రామపంచాయతీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# ఎత్తైన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మకం

**- ఖిల్లా రామాలయ ఆవరణలో భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్....**



**నిజామాబాద్ సిటీ ఆగస్టు 21 (ప్రజాగళం )**చారిత్రాత్మకమైన ఖిల్లా రామాలయంలో ఎత్తయిన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మకమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని హిందూ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర కూట రాజులు నిర్మించి, చత్రపతి శివాజీ మహారాజ్ గురువు సమర్థ రామదాసు అభివృద్ధి చేసిన ఖిల్లా రామాలయంలో 101 అడుగుల ధర్మ ధ్వజాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ధర్మ కార్యానికి హిందువులంతా ఏకమవ్వాలన్నారు. నగరవాసులందరికీ కనపడేలా ఎత్తైన ధ్వజాన్ని ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గురుప్రసాద్, కార్యదర్శి మారయ్య గౌడ్, మాజీ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, కోశాధికారి వాసు,

గంట లింగం, హిందూ సంస్థల ప్రతినిధులు నరేష్, ప్రవీణ్, సూరి, సంతోష్, సాయిరాం, సాయి, సందీప్, బీజేపీ కార్పొరేటర్లు, వీహెచ్ పీ, భజరంగ్ దళ్, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంకాపూర్ గ్రామాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించిన మంత్రి



ఆర్మూర్ ఆగస్ట్ 21(ప్రజగళం) : ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస సందర్శించారు. అంకాపూర్ లో కొనసాగుతున్న డబుల్ బెడ్రూముల నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పరిశీలించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే సొంత గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులను వేగవంతం చేస్తూ, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మిగులు లబ్ధిదారులకు డబుల్ బెడ్రూంలో మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మంత్రి దృష్టికి తెచ్చారు. ఆలూరుఎమ్మార్వో కార్యాలయం, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు కు హామీ ఇచ్చారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కు ఘనసవతం పలితాలు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, స్థానిక సర్పంచ్ దేవేందర్ , కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫేషియల్ రికగ్నిషన్




**నిజామాబాద్ :** తెలంగాణలో విద్యా వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు, నకిలీ హాజరు విధానానికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్టూడెంట్-టీచర్స్ (ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న విద్యార్థులు) పరీక్ష ఫీజు చెల్లించాలన్నా, లేదా వార్షిక పరీక్షలకు హాజరు కావాలన్నా బయోమెట్రిక్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు డేటా అత్యంత కీలకం కానుంది. ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదయ్యే హాజరును పరీక్షల అర్హత ప్రక్రియతో అనుసంధానం చేసేందుకు ప్రభుత్వం అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది.నూతనంగా ప్రవేశపెట్టిన ఈ డిజిటల్ హాజరు అనుసంధాన ప్రక్రియ 2026-27 విద్యా సంవత్సరం నుంచే అమలు కానుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ నిర్వహణలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థలు ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కళాశాలలకు ఇది వర్తిస్తుంది.డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్ ద్వారా సేకరించే డేటాను విద్యార్థుల పరీక్షల అర్హతను నిర్ణయించేందుకు ప్రామాణికంగా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, తగిన హాజరు శాతం లేని విద్యార్థి ఉపాధ్యాయులు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కోల్పోతారు.సాధారణంగా గతంలో విద్యాసంస్థలు మాన్యువల్‌గా పంపే అటెండెన్స్ రిజిస్టర్ల ఆధారంగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేవారు. దీనివల్ల కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులు క్లాసులకు రాకపోయినా హాజరు ఉన్నట్లు చూపించే అక్రమాలు జరిగే అవకాశం ఉండేది.కానీ ఈ కొత్త విధానం ప్రకారం, ప్రతిరోజూ కాలేజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా విద్యార్థి ముఖాన్ని స్కాన్ చేసి హాజరును ఆన్‌లైన్ సర్వర్‌లో నమోదు చేస్తారు. పరీక్షల నోటిఫికేషన్ విడుదలైనప్పుడు, విద్యార్థి నిర్దేశిత శాతం (ఉదాహరణకు 75 శాతం లేదా 80 శాతం) హాజరును కలిగి ఉంటేనే పరీక్షల పోర్టల్‌లో సదరు విద్యార్థి ఐడీ ఓపెన్ అవుతుంది. అప్పుడే పరీక్ష ఫీజు చెల్లింపునకు, హాల్ టికెట్ జనరేషన్‌కు సిస్టమ్ అనుమతిస్తుంది. హాజరు తక్కువగా ఉన్న విద్యార్థులను సాఫ్ట్‌వేర్ ఆటోమేటిక్‌గా రిజెక్ట్ చేస్తుంది.ఈ సమగ్ర డిజిటల్ అనుసంధాన వ్యవస్థ ద్వారా విద్యాశాఖ పలు కీలక ప్రయోజనాలను ఆశిస్తోంది. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శకత వస్తుంది. అర్హులైన, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యే నిజమైన విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాసేలా ఈ విధానం నిర్ధారిస్తుంది.మాన్యువల్ డేటా ఎంట్రీ, హాజరు లెక్కింపుల వల్ల జరిగే కాలయాపన తప్పుతుంది. డిజిటల్ డేటా నేరుగా పరీక్షల విభాగానికి లింక్ అవ్వడం వల్ల సమయం ఆదా అవుతుంది. కాబోయే ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరవడం ద్వారా ప్రాథమిక విద్యా బోధనలో అత్యుత్తమ నైపుణ్యాలను అలవర్చుకునే అవకాశం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యా రంగంలో జవాబుదారీతనాన్ని మరింత పెంచుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పంజాబ్ పై కమలం గురి




**ఛండీఘడ్, :** పంజాబ్‌లో గతంలో నిరాశాజనకంగా ఉన్న ఫలితాలను పక్కనబెట్టి, బీజేపీ ఇప్పుడు పూర్తి ఆత్మవిశ్వాసంతో అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లతో నాలుగో స్థానంలో నిలిచిన పార్టీ, వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నంబర్ వన్‌గా ఎదగాలని సన్నద్ధమవుతోంది. ఇది కేవలం ఆశావాదం కాదు, సంస్థాగతంగా, సామాజికంగా బలపడేందుకు చేస్తున్న క్రమబద్ధమైన ప్రయత్నం.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 4 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం 18 శాతం ఓట్లు సాధించింది. ఈ తేడాను గమనించిన బీజేపీ నాయకత్వం, అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం 25 శాతం ఓట్లు సాధించగలిగితే అధికారం సాధ్యమని అంచనా వేస్తోంది. వచ్చే ఎన్నికల్లో నాలుగు పార్టీల మధ్య తీవ్ర పోటీ ఉండనుంది కాబట్టి, ఇది బీజేపీకి అనుకూలంగా మారే అవకాశం ఉంది.ఆరు నెలల్లో రెండుసార్లు పంజాబ్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యూహానికి కేంద్ర బిందువుగా మారారు. ఫిబ్రవరిలో డేరా సచ్చండ్ సందర్శన చేశారు. ఈ శ్రమాన్ని సందర్శించిన తొలి ప్రధాని మోదీనే. జూలైలో రవిదాస్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించడం. రెండు చర్యలు ఒకే లక్ష్యంతో ఉన్నాయి. రవిదాసీలు, దళితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ ప్రభావాన్ని పెంచడం. రవిదాస్ పేరుతో రైలు ప్రారంభం, రవిదాసీ సమాజానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం వ్యూహాత్మకమైనది.పంజాబ్‌లో మాజా, మాల్వా, దువా అనే మూడు ప్రధాన భౌగోళిక ప్రాంతాలున్నాయి. మాజా కాంగ్రెస్‌కు, మాల్వా ఆప్‌కు బలమైన ప్రాంతాలు. దువా ప్రాంతంలోని 24 నియోజకవర్గాల్లో దళితులు ముఖ్యంగా రామగడియాలు, రవిదాసీలు ఎక్కువగా ఉన్నారు. ఈ ప్రాంతంలోనే మోదీ పర్యటనలు కేంద్రీకృతమయ్యాయి. దళిత ఓటర్లను ఆకర్షించడం ద్వారా బీజేపీ తన ఓటు బేస్‌ను విస్తరించాలని చూస్తోంది.జూలై పర్యటనలో ప్రధాని తేజాసింగ్ సముంద్రి వంటి సిక్కు సంస్కర్త గురించి ప్రస్తావించడం కూడా ముఖ్యమైనది. సిక్కు సమాజంలోని ఒక వర్గం ఆయనను మరచిపోయినా, ఆయన నాయకత్వంలో జరిగిన ఉద్యమాలను గుర్తు చేయడం ద్వారా బీజేపీ సిక్కుల్లోనూ మంచి సంబంధాలు ఏర్పరచుకోవాలని ప్రయత్నిస్తోంది. దళితులు + సిక్కు సంస్కరణవాదులు అనే కలయిక ద్వారా విస్తృతమైన సామాజిక మద్దతు సాధించాలనేది ఉద్దేశం.బీజేపీ కార్యకర్తలు నియోజకవర్గాల వారీగా జనాభా, చారిత్రక నేపథ్యం, సామాజిక సంబంధాలు, బీజేపీకి ఉన్న అడ్డంకులను వివరంగా అధ్యయనం చేస్తున్నారు. జర్నలిస్టులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, మేధావులు, మాజీ రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్లు, సామాజిక నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటీవల లవ్‌లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీకి చెందిన అశోక్ కుమార్ మిత్తల్, రాఘవ్ చెద్దా వంటి నాయకులు బీజేపీలో చేరడం ఈ ప్రక్రియకు మరింత బలం చేకూర్చింది. బెంగాల్‌లో అనుసరించిన సంస్థాగత వ్యూహాలను ఇక్కడ కూడా అమలు చేయాలని యోచిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందిపంజాబ్ సరిహద్దు రాష్ట్రం కావడం, మిగిలిన సరిహద్దు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉండడం ఈ ప్రయత్నానికి అదనపు ప్రేరణ. అయితే ఆప్ మాల్వాలో, కాంగ్రెస్ మాజాలో బలంగా ఉన్నాయి. స్థానిక సమస్యలు, ప్రాంతీయ రాజకీయాలు బీజేపీ ముందు సవాళ్లుగా ఉన్నాయి. దళిత ఓటర్లను ఆకర్షించడం ద్వారా ఈ సవాళ్లను అధిగమించాలని బీజేపీ భావిస్తోంది. మొత్తంమీద బీజేపీ ఇప్పుడు చేస్తున్నది కేవలం ఎన్నికల ప్రచారం కాదు. ఇది దీర్ఘకాలిక సంస్థాగత విస్తరణ, సామాజిక సమీకరణ, మరియు వ్యూహాత్మక ఓటర్ టార్గెటింగ్ కలయిక.

# జెన్ జీ జపంలో గులాబీ



**హైదరాబాద్, :** తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేస్తోంది. ఇప్పటిదాకా గ్రామీణ ఓటర్లు, రైతాంగ సమస్యలు, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్ల చుట్టూనే తమ రాజకీయ వ్యూహాలను తిప్పిన ఃఖీూ, ఇప్పుడు రూట్ మార్చింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో యువత, నిరుద్యోగులే లక్ష్యంగా ఒక పక్కా పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తోంది. తాజాగా హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో నిర్వహించిన ‘యువ సంగ్రామ సదస్సు’ బీఆర్ఎస్ రాబోయే రాజకీయ కార్యాచరణకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. ఊహించని స్థాయిలో తరలివచ్చిన యువత, ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ అమలుపై వ్యక్తం చేసిన నిరసన ప్రభుత్వంపై ఎంతటి అసంతృప్తి ఉందో స్పష్టం చేసింది. ఈ జనాగ్రహాన్ని క్యాచ్ చేస్తూ, నిరుద్యోగ సమస్యననే రాబోయే రోజుల్లో తమ ప్రధాన రాజకీయ అస్త్రంగా మార్చుకోవాలని బీఆర్ఎస్ డిసైడ్ అయింది.ఈ వ్యూహంలో అత్యంత ఆసక్తికరమైన అంశం? జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను స్థానిక రాజకీయాలకు కేటీఆర్ జోడించిన తీరు! ఇటీవల నేపాల్‌లో యువత చేపట్టిన ‘జెన్ జీ మూవ్‌మెంట్’ సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సరిగ్గా ఇదే పాయింట్‌ను కేటీఆర్ తన డిజిటల్ వ్యూహంలో భాగం చేసుకున్నారు. పది నెలల క్రితం తాను చేసిన ఒక ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ “ప్రభుత్వాలు జెన్ జీ, యువత ఆకాంక్షలను నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ప్రపంచ పరిణామాలే నిదర్శనం” అని పేర్కొన్నారు. నిరుద్యోగ తిరుగుబాటును

తాను ముందే ఊహించాననే చర్చకు ఇది గట్టి పునాది వేసింది గ్రూప్ ఎగ్జామ్స్ రద్దు, నోటిఫికేషన్ల లీకేజీలు, నియామకాల జాప్యం వంటి అంశాలపై నిరుద్యోగుల్లో ఉన్న ఆక్రోశానికి నాయకత్వం వహించడం ద్వారా వాళ్లకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పిస్తున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల్లో ట్రెండ్స్ మార్చే తాజా తరం మద్దతు కూడగట్టడం ద్వారా క్షేత్రస్థాయిలో పెను మార్పులు తీసుకురావాలనేది దీని వెనుక ప్రధాన వ్యాహంగా కనిపిస్తోంది.రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ నిరసనలు, యువజన సదస్సులు నిర్వహించేందుకు బీఆర్ఎస్ బ్లూప్రింట్ సిద్ధం చేస్తోంది.

# బీజేపీ నేతలకు గ్రేటర్ ఎన్నికలే మొదటి టాస్క్




**హైదరాబాద్, :** గ్రేటర్ లో జరగాల్సిన మూడు కార్పొరేషన్ల ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ తన పొలిటికల్ ఫోకస్‌ను తీవ్రం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు ప్రధాన కార్పొరేషన్లతో పాటు, నార్త్ తెలంగాణకు గుండెకాయ లాంటి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఈసారి ఎలాగైనా కైవసం చేసుకోవాలని బీజేపీ అధిష్ఠానం పక్కా వ్యూహాన్ని రచిస్తోంది. ఇప్పటికే నితిన్ నవీన్ మూడు రోజుల పాటు పర్యటించి.. . గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల పరిధిలోని బూత్ ప్రెసిడెంట్లతో, రాష్ట్ర కార్యవర్గంతో జరిపిన కీలక భేటీలలో దీనికి సంబంధించిన ముసాయిదా సిద్ధమైంది. ఇక్కడి సమస్యలను గుర్తించి నేతల మధ్య సయోధ్య ప్రయత్నాలు కూడా పూర్తి చేశారు.ఈ మెగా ఎన్నికల సమరానికి సంబంధించి వ్యూహాల అమలు, నిధులు, వనరుల సమీకరణ పై బీజేపీ అగ్రనాయకత్వం ఒక స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఖరారు చేసింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో, వరంగల్ అర్బన్ బెల్ట్‌లో పార్టీకి వచ్చిన భారీ ఓటింగ్ శాతాన్ని క్షేత్రస్థాయిలో సీట్లుగా మార్చుకోవడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం. జీహెచ్‌ఎంసీ పరిధిలో కేవలం సోషల్ మీడియా ప్రచారాలకే పరిమితం కాకుండా, ప్రతి డివిజన్‌లోనూ బలమైన ఆర్థిక, అంగబలం ఉన్న అభ్యర్థులను ఇప్పుడే గుర్తించి వారికి రూట్ మ్యాప్ ఇవ్వాలని, ఎన్నికల ఖర్చులకు వెనకాడకుండా వనరులను ముందే సర్దాలని ఈ కీలక భేటీలో నిర్ణయించారు.బీజేపీ లీడర్‌షిప్ ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్, వరంగల్ కార్పొరేషన్ల పరిధిలో నిశ్శబ్దంగా అంతర్గత సర్వేలు చేయించింది. సిట్టింగ్ కార్పొరేటర్ల పనితీరు, అధికార కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న యాంటీ-ఇంకంబెన్సీ , బీఆర్ఎస్ కేడర్ బలాబలాలపై స్పష్టమైన రిపోర్ట్ సిద్ధం చేసుకుంది. ఈ సర్వే నివేదికల ఆధారంగానే వరంగల్ కార్పొరేషన్‌లో ఈసారి క్లీన్ స్వీప్ చేయాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. వరంగల్‌లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ క్రమంగా పడిపోతుండటం, కాంగ్రెస్ అంతర్గత విభేదాలు తమకు కలిసివస్తాయని కమలనాథులు అంచనా వేస్తున్నారు. ఇటు హైదరాబాద్ పరిధిలోని సైబరాబాద్, మల్కాజ్‌గిరి ఐటీ, అర్బన్ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రచారాస్త్రాలుగా మార్చుకోనున్నారు.ప్రస్తుతానికి అధికార కాంగ్రెస్ పార్టీ నగరాల్లో పట్టు కోసం చూస్తుండగా, పాత బస్తీకి పరిమితమైన ఎంఐఎం తో దోస్తీ కట్టి లబ్ధి పొందాలని చూస్తోందని.. దీనిని హిందూ ఓటర్లలో సెంటిమెంట్‌గా మార్చాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. రాబోయే రెండు, మూడు నెలల్లోనే ఈ గ్రేటర్ ఎన్నికల నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున.. అభ్యర్థుల ఎంపిక నుండి పోలింగ్ బూత్ మేనేజ్‌మెంట్ వరకు అంతా ముందే సెట్ చేసుకోవాలనే కమల వ్యూహం, తెలంగాణ కార్పొరేషన్ల పీఠాలపై ఏ మేరకు జెండా పాతేలా చేస్తుందో చూడాలి.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com